క వి త్వం



# నేను అస్తమించను

ఇంద్రపాల శ్రీనివాస్

# బతుకు చరిత్ర

**ఇంద్రపాల ఉవాచ :**

**చా**వు ముందు లయబద్ధంగా మోగే డప్పులా
బతుకు మోగదు
బతుకు మూగది

డప్పుల మధ్య ఎగిరే పసిపిల్లాడిలా
బతుకు ఎగరదు
బతుకు కుంటిది

శవం ముందు దొంగ ఏడ్పులేడ్చే బంధువుల్లా
బతుకు ఏడ్వదు
బతుక్కు ముందుచూపులేదు
బతుకు గుడ్డిది

శవం లాగే బతుకు చెవులు పనిచేయవు
బతుకు చెవిటిది

కలలు కరువులు కష్టాలు కన్నీళ్ళు
ఎన్నికలు వాటి విజేతలు బతుకును
తాకి పోతుంటారు
న్యూస్ పేపర్ చదివే దురలవాటున్న వాళ్ళంతా
సమాజాన్ని సహజంగానే తిట్టి పోస్తుంటారు

ఇబ్బడి ముబ్బడిగా బతుక్కు కొందరు
భవిష్యత్‌ను అమ్ముతుంటారు
అమ్మేవాళ్ళు అమ్ముతుంటారు

# అమూల్యం కాని ఓటు

**మీ**సం విడిచిన కుబుసం
శతాబ్దాలుగా కాళ్ళకు అడ్డుపడుతూ

దగ్ధమైపోతున్న శ్వాస
నిశబ్దంగా అంటుకుంటూ

ఆయువు చుట్టూ
వ్యాపించిన వాయువులన్నీ
దేహంలోకి ప్రవహిస్తున్న ద్రవాలన్నీ
శరీరాన్ని
ఒక కొత్త చెత్తకుండీగా
తీర్చిదిద్దుతున్న చేతులన్నీ
సుఖంగానే వర్థిల్లుతున్నాయి

ఒక కుటుంబ పెద్ద హృదయావరణంలో
ఒక మనుషుల మంద
గడ్డిమేస్తుంది
గంజి గతుకుతుంది

గతం అతివాదులకొక ఆనందం
బతుకు మనిషికొక యమగండం
చెట్టుమీద పుట్టమీద
మానవ బంధువుల ఆనవాలు

నేటి నాగరిక నాలుకల మీద
రక్త పింజరల గ్రహబలాబలాలు

# నేను అస్తమించను

**మ**నసు పచ్చిపుండు

మాట కాలుజారి
బోరు బావిలో పడ్డ పసికందు

బతుకు
మా ఊరి పశువుల దావఖానా
ఒంటికీ కంటికీ ఏ మందూ ఉండదు

ఉపఖండమంతటా
ఊపిరి ఉడుకుతున్న వాసన
మానం మరుగుతున్న ప్రేలాపన

నేను అష్టదరిద్రుణ్ణి
నా దరిద్రాన్ని మీకు పంచలేను
మీ దరిద్రాన్ని నేను పంచుకోలేను

ఏడు గుర్రాలమీద రాలేనుకానీ
ఆరుకాకముందే
కన్ను తెరిచిన కవితను నేను

అక్షరం
నన్ను ప్రేమించినంతకాలం
నేను అస్తమించను

# నిజంగా లెండి

**పాన్** నమిలే నా ప్రజలారా
మిమ్మల్ని నమిలేవాళ్ళను
మీరు ఏం చెయ్యగలరు
కాలం ఘంట చుట్ట కాలుతూనే ఉంది
దాన్ని పీల్చుతున్న వాడెవ్వడో తెలియదు

సజావుగా మృత్యువు
తన సంగీత విభావరి మొదలెట్టింది

ఈ సాయంత్రం
ఎవడి ఆత్మ శాంతించాలని
సర్వమత ప్రార్థనలు ప్రారంభించాలో
దేవుడికి కూడా తెలియదు
మాసిన గుడ్డల మీద
మమకారాన్ని వొదులుకోలేని
మానవజాతి
అన్నదానాలకు సలాం కొడుతుంది
రుచించక వొదిలేసిన అన్నం గిన్నెలా ఉంది పల్లె
ఈగలు
దోమలు
చీమలు
ఒకే వేదిక మీద చేతులు కలిపి
బతుకు వాకిట్లో ముసురుకుంటున్న చీకటి

# మహా ఒత్తిడి

**చె**ట్టు
మూత్రం పోస్తుంటే
చరిత్ర
తొంగి చూస్తుంది

నీకు
పుల్లారెడ్డి స్వీట్లనిచ్చిన
పుడమిరా ఇది

ద్రోహి
నీకే గనక ఆత్మగౌరవం ఉంటే
కనీసం కబ్జాలైనా చేయి
లేదంటే
కంపెనీలు పెట్టు

ప్రభుత్వాన్ని
పంజరంలో బంధించు

నిద్రొస్తే
అసెంబ్లీకెళ్ళు

పొద్దుపోకపోతే
పార్లమెంటులో పాదంమోపు

అంతేగానీ
పబ్లిగ్గా

# గైర్హాజరు

**కా**రణం ఏమై ఉండొచ్చు

తెలివిగా
తెల్ల కాగితం
మోసపుచ్చుతుంది
కవిత్వం చేజారుతుంది

నల్లమబ్బు
ఊరించి
ఊపిరితీస్తుంది
మట్టి భిక్షమెత్తుకుంటుంది

కారణం ఏమై ఉండొచ్చు

వెన్నెల రాత్రుల
మత్తు తగ్గింది
మల్లెపూల ధర పెరిగింది

కోడికూర క్వార్టరు సీసా
మనిషిని కబళిస్తుంది
ఓటు మనిషి కింత విషమిస్తుంది

కారణం ఏమై ఉండొచ్చు

కన్నీరు 'కారు' చౌకగా లభిస్తుంది
అసెంబ్లీ ఆత్మహత్యలను ప్రేమిస్తుంది
రాజధానుల చనుబాల కొరకు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Nenu+Astaminchanu**

* * *